# ఉమ్మడి జిల్లాలో జోరుగా నామినేషన్లు

ఖమ్మం, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/భద్రాద్రి కొత్తగూడెం (నమస్తే తెలంగాణ): ఉమ్మడి జిల్లా పరిధిలో అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల పర్వం ఊపందుకున్నది. నామినేషన్ల దాఖలుకు ఈనెల10 వరకు మాత్రమే గడువు ఉండడంతో అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కొందరు వారం, తిథి, శుభ గడియలను చూసుకుని నామినేషన్లు వేస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం పాలేరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరుపున కందాళ ఉపేందర్‌రెడ్డి, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి అల్లిక వెంకటేశ్వరరావు, ప్రజావాణి పార్టీ నుంచి దూలం వెంకటనారాయణ, స్వతంత్ర అభ్యర్థులుగా కేసని మారుతిబాబు, అమరగాని మల్సూర్ గౌడ్, సుంకిరెడ్డి రామిరెడ్డి, ఖమ్మం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా గుర్రాల సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. పాల్వంచ రామారావు, బాణాల లక్ష్మణాచారి రెండో సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. మధిర నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున మల్లు భట్టి విక్రమార్క తరపున సూరంశెట్టి నాగభూషణం నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా కల్యాణం రమేశ్, జంగం రామచంద్రయ్య, కొత్తపల్లి బాబు నామినేషన్లు దాఖలు చేశారు. వైరా నుంచి ఒక్క నామినేషన్ లేదు. సత్తుపల్లి నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి మట్టా రాగమయి నామినేషన్ దఖాలు చేశారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఆకుల పాల్, సకల జనుల పార్టీ నుంచి కుక్కముడి బాలప్రసాద్, స్వతంత్ర అభ్యర్థులుగా ఇస్నపల్లి రామారావు, బీరేల్లి లాజర్, కొలిక పోగు సర్వేశ్వరరావు, మాడుగల చిన్న కృష్ణయ్య, సీపీఎం తరపున మాచర్ల భారతి నామినేషన్లు దాఖలు చేశారు.

**భద్రాద్రి జిల్లా పరిధిలో 18..**

భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో బుధవారం 18 నామినేషన్లు దాఖలయ్యాయి. పినపాక నుంచి ఇద్రు, ఇల్లెందు నుంచి ముగ్గురు, కొత్తగూడెం నుంచి ఆరుగరు, అశ్వారావుపేట నుంచి నలుగురు, భద్రాచలం నుంచి ముగ్గురు నామినేషన్లు వేశారు. పినపాక నుంచి విద్యార్థుల రాజకీయ పార్టీ తరపున గుగులోత్ రమేశ్, స్వతంత్ర అభ్యర్థిగా కొడెం వెంకటేశ్వర్లు, ఇల్లెందు నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా గుమ్మడి అనురాధ, బానోతు మోహన్, కాంగ్రెస్ పార్టీ నుంచి బానోతు వెంకట్ ప్రవీణ్ కుమార్ నాయక్, కొత్తగూడెం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా కటుకొజ్వల నాగేశ్వరరావు, కొయ్యల సరిత, సనప కోటేశ్వరరావు, అజామ్ షేక్, అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ నుంచి తల్లాడ వెంకటేశ్వర్లు, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి ఎర్రా కామేశ్వర్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, అశ్వారావుపేట నుంచి ఆబాద్ పార్టీ తరపున వాసం పోల్లయ్య, అలయెన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ తరపున పద్దం వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ నుంచి జారె ఆదినారాయణ, గోండ్వానా దండకారణ్య పార్టీ నుంచి ఊకే రవి, భద్రాచలం నుంచి బీజేపీ తరపున కుంజా ధర్మారావు, కుంజా సంతోష్‌కుమార్, సీపీఎం నుంచి కారం పుల్లయ్య నామినేషన్ దాఖలు చేశారు.

## సాయిబాబా మందిరంలో అయ్యప్ప పూజలు



పూజల్లో పాల్గొన్న గురుస్వాములు

కారేపల్లి, నవంబర్ 8: మండల కేంద్రంలోని సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన పీఠం వద్ద బుధవారం గురుస్వాములు పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలలు ధరించి ప్రత్యేక అభిషేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు గొడుగు శ్రీనివాస్, జంగా వెంకటేశ్వర్లు, పాలిక సారయ్య, బాలకృష్ణ, పాలిక శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి డాక్టర్ ప్రసాదరావు రాజీనామా

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 8: బీజేపీకి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ భూక్యా ప్రసాదరావు రాజీనామా చేశారు. ఆయన బుధవారం తన ఇంటి వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. రాజీనామా పత్రాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి పంపినట్లు చెప్పా. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి 2018 నుంచి ఎంతగానో కృషి చేశానని అన్నారు. జనసేన పార్టీతో పొత్తు విషయాన్ని రాష్ట్ర నాయకత్వం తమకు తెలుపలేదని, అశ్వారావుపేట నియోజకవర్గంలో జనసేనకు మద్దతు ప్రకటించిందని, దీనిని తాను జీర్ణించుకోలేకపోయానన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై తన అనుచరులతో చర్చించిన తర్వాత ప్రకటిస్తానని అన్నారు. బీజేపీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా నిరంజన్‌దాస్ మాట్లాడుతూ.. తాను కూడా బీజేపీకి రాజీనామా చేసినట్లు చెప్పారు.

## బూసురాయికి కేంద్ర వైద్య బృందం

ఆళ్ళపల్లి, నవంబర్ 8: మండలంలోని పెద్ద వెంకటాపురం పంచాయతీ బూసురాయి గ్రామాన్ని కేంద్ర వైద్య బృందం (ఐసీఎంఆర్) బుధవారం సందర్శించింది. మలేరియా మాస్ స్క్రీనింగ్ టెస్టులు, వైద్య శిబిరం నిర్వహించింది. చిన్న పిల్లలకు టీకాలు వేసింది. ఈ బృందంలో పాండే, మణీష్, నవీన్ ఉన్నారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, అదనపు మలేరియా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డీఐవో బాలాజీనాయక్, ఆళ్ళపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవంత్, ఉల్వనూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



వైరా టౌన్: 6వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వైరాటౌన్, నవంబర్ 8: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో బుధవారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు ప్రచార నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ తెలంగాణ రాక ముందు ఏ విధంగా అభివృద్ధి ఉందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒకసారి ఆలోచించాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని, అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. కేసీఆర్ ఆశీస్సులతో పోటీ చేస్తున్న మదన్‌లాల్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జున్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, సమన్వయకర్త బోయినపల్లి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కౌన్సిలర్లు, జిల్లా పరిషత్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, నాయకులు మోరంపూడి ప్రసాద్, మాదినేని ప్రసాద్, దొంతెబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కొణిజర్లలో..**

కొణిజర్ల, నవంబర్8: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేసి బీఆర్ఎస్ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తున్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ ఇమ్మాన్యుయేల్

ఇల్లెందు/ఇల్లెందు రూరల్, నవంబర్ 8: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నోడల్ అధికారి, స్వీప్ అవేర్‌నెస్ పోగ్రాం అధికారి ఇమ్మాన్యుయేల్ అన్నారు. బుధవారం స్వీప్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గోవింద్‌సెంటర్ నుంచి పాతబస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు ఆలోచించే విధంగా కళాజాత బృందం పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకుల భవిష్యత్ ఓటర్ల చేతిలో ఉన్నదన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమన్నారు. ఎన్నికల ప్రక్రియ ద్వారా తమ నాయకులను ఓటుతో ఎన్నుకునే విధానం ఓటరు చేతిలోనే ఉందన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలన్నారు. అనంతరం నిర్భయంగా ఎవరి బలవంతం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి జే కాశయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బాలరాజు, ఏపీఎం దుర్గారావు, మెప్మా, ఆశ కార్యకర్తలు, ప్రిన్సిపాల్ పోలారపు పద్మ, ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారి టీ రాజు, వైస్‌ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అకాడమిక్ కోఆర్డినేటర్ జీ శేఖర్, కిరణ్‌కుమార్, బీ చెంచురత్నయ్య, బీ సరిత, ఎస్ సురేందర్, ఎస్ ఈశ్వర్, కళాజాత బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సురేశ్‌కు బీఆర్ఎస్ నాయకుల నివాళి

ఇల్లెందు రూరల్, నవంబర్ 8: పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్ సోదరుడు బీఆర్ఎస్ నాయకుడు శీలం సురేశ్ దశ దిన కర్మకు జడ్పీటీసీ ఉమాదేవి, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక హాజరై సురేశ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. బుధవారం మృతుడి స్వగృహానికి విచ్చేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో సర్పంచ్ వల్లాల మంగమ్మ, మండల ఉపాధ్యక్షుడు బానోత్ రమేశ్, వైస్ ఎంపీపీ దాస్యంప్రమోద్, నాయకులు హరిసింగ్‌నాయక్, కవిత, బండారి వెంకన్న, లష్కర్, మల్సూర్, కోఆప్షన్ సభ్యుడు ఘాజీ ఉన్నారు.

## రేపు వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ నామినేషన్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు

వైరాటౌన్, నవంబర్ 8: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు వైరాలో నామినేషన్ దాఖలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్యక్రమంలో వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల్లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు వైరాలోని క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని, మధ్యాహ్నం నామినేషన్ వేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, సమన్వయకర్త బోయినపల్లి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, చల్లగొండ నాగేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మోరంపూడి ప్రసాద్, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యుడు బీబా పాల్గొన్నారు.

## నేడు ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ నామినేషన్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంతరావు

కారేపల్లి, నవంబర్ 8: ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బానోత్ హరిప్రియానాయక్ గురువారం నామినేషన్ వేయనున్నట్లు కామేపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు తెలిపారు. కారేపల్లిలోని ఎన్నికల క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మండలం నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మోటార్ సైకిళ్లతో ర్యాలీగా ఇల్లెందుకు చేరుకోవాలన్నారు. నాలుగున్నరేళ్లలో నియోజకవర్గ అభివృద్ధికి హరిప్రియ ఎంతో కృషి చేశారని ఆమెను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమావేశంలో ఆంతోటి అచ్చయ్య, మూడు కృష్ణప్రసాద్, సామా మోహన్‌రెడ్డి, వడియాల కృష్ణారెడ్డి, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, జర్పుల భగవాన్ నాయక్, భట్టు శంకర్, మూడు శ్రీను, తూము బాబు, యడ్లపల్లి శేషగిరిరావు, కొత్తగట్టు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సీఎం సభాస్థలిని పరిశీలించిన అధికారులు



సీఎం సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వైరాటౌన్, నవంబర్ 8: ఈ నెల 21న వైరాలో జరుగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా సీఎం సభాస్థలిని బుధవారం అధికారులు పరిశీలించారు. సీఎం బహిరంగ సభ, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌డీ ఎస్ఈ శ్యామ్‌ప్రసాద్, వైరా సీఐ సాగర్, ఐబీడీఈ మాలతి, ఏఈ, ఎస్సై మేడా ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మాదినేని ప్రసాద్, మద్దెల రవి, మేదరమెట్ల రాము పాల్గొన్నారు.